షెల్టర్ ఇచ్చేలా లేవుగా..!

శిథిలావస్థలో ఆర్టీసీ బస్‌షెల్టర్లు
- రూ. లక్షలు వెచ్చించి నిర్మిస్తే నిరుపయోగంగా మారిన వైనం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..
- పునరుద్ధరణ చేస్తే ప్రయాణికులకు మేలు



యానంబైల్ గ్రామంలో శిథిలావస్థకు చేరిన బస్సు షెల్టర్


పునుకుల గ్రామంలో..


కోడిపుంజులవాగులో ..

ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్‌షెల్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని పునరుద్ధరిస్తే ప్రయాణికులకు మేలవుతుందని పలుగ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండల పరిధిలోని పునుకుల, కోడిపుంజులవాగు. కిన్నెరసాని, యానంబైల్, మొండికట్ట, ఉల్వనూరు, చంద్రాలగూడెం వరకు 20 సంవత్సరాల క్రితం రూ.లక్షలు వెచ్చించి ఆర్టీసీ బస్‌షెల్టర్లు నిర్మించారు. అప్పట్లో ప్రయాణికులు షెల్టర్లలో నిరీక్షించి బస్సులు వచ్చిన తర్వాత గమ్యస్థానాలకు వెళ్లేవారు. కానీ ప్రస్తుతం పల్లెలకు ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో షెల్టర్లు నిరుపయోగంగా అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు అడ్డాగా మారాయి. ఇందులో కొన్ని శిథిలావస్థకు చేరాయి. కొద్ది రోజులుగా పాల్వంచ నుంచి కిన్నెరసాని మీదుగా ఉల్వనూరు వరకు బస్సు సర్వీస్ పునఃప్రారంభం కావడంతో ప్రజలు బస్సు కోసం రోడ్డుపైనే నిలబడి నిరీక్షిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో నిరుపయోగంగా ఉన్న బస్‌షెల్టర్లను బాగుచేసి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – పాల్వంచరూరల్

క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

చుంచుపల్లి: కొత్తగూడెం, ఇల్లెందు పట్టణ పరిసర ప్రాంతాల ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి డయల్ యువర్ డీఎం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూచనలు, సలహాలు, ఫిర్యాదుల కోసం 9959225959 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఫ్రీజర్‌బాక్స్ వితరణ


ఫ్రీజర్ అందజేస్తున్న దాతలు

పాల్వంచ: పాల్వంచలోని కేటీపీఎస్ స్వర్గ ధామం శ్మశానవాటికకు స్థానిక బాపూజీనగర్‌కు చెందిన చంద్ర చతుర్వేది, దుర్గా భవానీ గురువారం ఫ్రీజర్‌బాక్స్‌ను వితరణగా అందించారు. వారి తండ్రి కేటీపీఎస్ ఏడీఈ చంద్ర ప్రేమసాగర్‌రావు జ్ఞాపకార్థం రూ.60 వేలు విలువైన ఫ్రీజర్‌బాక్స్‌ను స్వర్గధామం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కోటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావులకు అందించారు. కమిటీ కోశాధికారి ఆర్.శ్రీనివాస్ రావు, శివప్రసాద్, జనార్దన్ రెడ్డి, చంద్ర నర్సింహారావు పాల్గొన్నారు.

యోగా పోటీలకు ఆహ్వానం


ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం హనుమాన్ బస్తీలో ఈనెల 27న నిర్వహించే జిల్లా స్థాయి యోగాసన పోటీలకు ఆసక్తి ఉన్న వారు హాజరుకావాలని డీవైఎస్‌ఓ పరంధామరెడ్డిని నిర్వాహకులు వీరమహేశ్వర లింగం కోరారు. ఈ మేరకు గురువారం ఆయన్ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో 10 నుండి 55 ఏళ్ల వయస్సు వారు పాల్గొనవచ్చని వివరాలకు 9000099958 లో సంప్రదించాలని కోరారు. టీవైఎస్ఏ జనరల్ సెక్రటరీ ప్రమీల బుట్టి,ఉపాధ్యక్షులు జీఎం. నర్సింహం, ఇమామ్‌లు పాల్గొన్నారు.

సీఐకు సన్మానం


సీఐను సన్మానిస్తున్న నాయకులు

టేకులపల్లి: టేకులపల్లి సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల సత్యనారాయణను గురువారం కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవా, ఇల్లెందు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, నాయకులు ఈది గణేష్, రెడ్యా నాయక్, పోశాలు, రామకృష్ణ, భద్రు, శంకర్, వీరభద్రం, శ్యామ్, బండ్ల రజిని, సరిత, సర్దార్, లక్ష్మయ్య, మధురెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న హనుమంతరావు

సుజాతనగర్: ఈ నెల 26, 27వ తేదీలలో అశ్వారావుపేటలోని శ్రీశ్రీ కల్యాణవేదికలో జరిగే సీపీఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కొమారి హనుమంతరావు పిలుపునిచ్చారు. పార్టీ స్థానిక కార్యాలయంలో మహసభలకు సంబంధించిన కరపత్రాలను గురువారం విడుదల చేశారు. చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, ధర్మారావు, గోపి, పాపారావు, శ్రీనివాసరావు, మురళి, వెంకన్న పాల్గొన్నారు.

జనతా ప్రజాతంత్ర మార్గంలో పయనించాలి

ఇల్లెందు: జనతా ప్రజాతంత్ర విప్లవబాటలో పయనించాలని 'ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ' రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం గ్రామీణ పేదల సంఘం, యూసీసీఆర్ (ఎంఎల్), ఓపీడీఆర్‌ల ఆధ్వర్యంలో ఐతా ఫంక్షన్ హాల్‌లో భారత విప్లవోద్యమ నిర్మాతలు దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, శిష్టా విజయ్ శర్మల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు పి.ముత్తయ్య, చొప్పదండి బాలకృష్ణ, షేక్ సోందూమియా, వేప వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

టేకులపల్లి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతీ గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మండల అధ్యక్షుడు తేజావత్ శంభునాయక్, మండల ప్రభారీ భూక్య శ్రీను, బీజేపీ టీచర్ సెల్ జిల్లా కన్వీనర్ వాంకుడోత్ హాతిరాం నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ధరావత్ బాలాజీ, మండల కన్వీనర్ భూక్యా రవిరాథోడ్, నాయకులు బోడా పుణ్య నాయక్, రాములు, ప్రధాన కార్యదర్శి గుగులోత్ నాగేందర్, చిక్క వెంకటేశ్వర్లు, అన్వేష్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

పాల్వంచరూరల్: మండలంలోని కిన్నెరసానిలో గురువారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కిన్నెరసాని గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో కె.గౌతమ్, ఏ.అయాన్ తేజ్, ఎస్.ప్రవీణ్ వివిధ విభాగాల్లో సత్తా చాటి హనుమకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఎస్.శ్యాంకుమార్ తెలిపారు. ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, పీడీ నాగార్జున, పీఈటీ రాకేష్ అభినంధించారు.

మెరిట్ స్కాలర్‌షిప్ అందజేత

ఇల్లెందు: ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య మెరిట్ స్కాలర్‌షిప్‌ను గురువారం జీఎం చాంబర్లో ఏఐఐఎంలో ఎంబీబీఎస్ చదువుతున్న భూక్యా అరవింద్‌కు అందజేశారు. డీజీఎం పర్సనల్ తుకారం, గుర్తింపు సంఘం బ్రాంచీ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఈర్యా, రామారావు, కిషన్ ఉద్యోగులు ఉన్నారు.

హెల్త్‌వర్కర్ పోస్టులు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహా

పాల్వంచ: ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్‌కు సంబంధించి పోస్టులను పెంచి, వందశాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఆర్‌భవన్‌లో జిల్లా స్థాయి రెండో ఏఎన్‌ఎంల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండో ఏఎన్‌ఎంలు సమ్మె చేసిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 18 ఏళ్లగా వీరితో పనిచేయించుకుని విరమణ సమయంలో ఖాళీ చేతులతో ఇంటికి పంపించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికై నా ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఏఐటీయూసీ రాష్ట గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు, వేల్పుల మల్లిఖార్జున్, వెంకట్రావ్, వెంకటేశ్వరరావు, ప్రియాంక, సుమలత, బాలనాగమ్మ, జ్యోతి, పుష్ప, సారిక, సమ్మక్క, స్వరాజ్య లక్ష్మీ, వీరభద్రమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

ఇల్లెందు: జేకే సింగరేణి హైస్కూల్‌ను డీజీఎం పర్సనల్ తుకారం గురువారం తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించి తరగతి గదిలో బోధన తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. సింగరేణి స్కూల్‌లో సకల సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివితే సత్ఫలితాలు లభిస్తాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ప్రగతి సామర్థ్యాలను అంచనా వేసి వారిని తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్యాంప్రసాద్, హెచ్ఎం బి.శ్రీనివాస్, బొడ్డుల శ్రీనివాస్, సీనియర్ టీచర్స్ విష్ణుప్రియ, ధనలక్ష్మీ, సిబ్బంది ఉన్నారు.

మంత్రికి వినతి


మంత్రి వివేక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని కార్మిక శాఖ మంత్రి వివేక్‌కు గురువారం హైదరాబాద్‌లో ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బురద తొలగింపు

టేకులపల్లి: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు టేకులపల్లి సెంటర్‌లో వరద నీరు చేరి దారుణంగా తయారైంది. ఈ మేరకు రోడ్డుపై బురద పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గురువారం హుటాహుటిన నేషనల్‌హైవే, పంచాయతీ అధికారులు ఆలీ, ఉప్పు దీప్తిలు సంయుక్తంగా జేసీబీతో రోడ్డుపై నిలిచిన వరద నీటిని తొలగించేందుకు కాల్వ తవ్వించారు.

అప్రమత్తంగా ఉండాలి


సూచనలు చేస్తున్న సీఐ సతీష్

పాల్వంచరూరల్: వర్షాలకు కిన్నెరసాని జలాశయానికి భారీ వరద చేరుతుందని గేట్లను ఎత్తివేసే అవకాశం ఉందని నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ.సతీష్ సూచించారు. మండల పరిధిలోని గంగాదేవిగుప్ప, దంతలబోరు గ్రామాల ప్రజలతో గురువారం సీఐ సురేశ్‌తోకలిసి సీఐ సమావేశమై మాట్లాడారు. నదివాగులోకి చేపలవేటకు వెళ్లొద్దని, పశువులను తీసుకెళ్లకూడదని, గేట్లు ఎత్తినప్పుడు వరద ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు.

• బారికేడ్లతోనే సరి..

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెంలోని రామవరం గోధుమవాగుపై ఉన్న బ్రిడ్జిపై గుంతలమయంగా మారింది. ఇది జాతీయ రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. అయితే, రహదారిపై గుంతల్లో ఇటీవల వర్షాలతో నీళ్లు నిలవగా.. మరమ్మతు చేయించాల్సిన ఎన్‌హెచ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. ఈనేపథ్యాన గుంతలు పడిన చోట బారికేడ్లు పెట్టి చేతులు దులుపుకోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గోధుమ వాగు బ్రిడ్జిని మరమ్మతు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.


బ్రిడ్జిపై గుంతల వద్ద పెట్టిన బారికేడ్లు

వ్యాపారులకు ఇబ్బంది..

రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగాయి. దీంతో రోడ్లు, వీధుల్లోనూ వరదనీరు చేరుతుండటంతో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారాయి. రోడ్లన్నీ, వీధులన్నీ గుంతలు, బురదమయంగా మారడంతో ఇళ్ల నుంచి ప్రజలు బయటికి రావాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని వాపోయారు. చిరువ్యాపారులు కూరగాయలు, పండ్ల వ్యాపారులు, కుండలు, వస్తువుల అమ్మకాలకు, రోడ్డు పక్కన ఉన్న షాపులకు వర్షాలతో అమ్మకాలు జరగకపోవడంతో నష్టపోవాల్సి వచ్చిందని వ్యాపారులు బాధను వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు తమకు ఆదాయం లేక ఇబ్బందులు తప్పడం లేదని వర్షాలు తగ్గితే వ్యాపారాలు జరుగుతాయని వర్షంలోనే ఉండి వ్యాపారులు అమ్మకాలు చేస్తున్నారు.


కొత్తగూడెం హెడ్డాఫీస్ వద్ద వ్యాపారాలు..

• అలుగుపోస్తున్న సింగభూపాలెం చెరువు

సుజాతనగర్: రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సింగభూపాలెం చెరువు వరద నీటితో నిండుకుండలా తొణికిసలాడుతోంది. ఎడమ కాల్వ నీటి నిల్వ సామర్థ్యం 21 అడుగులకు చేరుకోవడంతో ప్రస్తుతం చెరువు అలుగు పారుతోంది. 512 క్యూసెక్కుల నీరు చెరువు లోపలికి వస్తుండగా.. 250 క్యూసెక్కుల నీరు బయటకు వెళుతోంది. పాత కట్టను సమూలంగా కదిలించి కొత్త కట్టను నిర్మించారో అప్పటి నుంచి కుంగుబాటు సమస్య తలెత్తుతోంది. ప్రస్తుతం చెరువు కట్ట కుంగింది. దీంతో లోతట్టు గ్రామాల ప్రజలు మాత్రం భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



పేదలు, ఎర్రజెండా తల్లీబిడ్డలు

- ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



ప్రసంగిస్తున్న కూనంనేని

సూపర్‌బజార్(కొత్తగూడెం): దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి అని, పేదలు, ఎర్రజెండా తల్లీబిడ్డలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ పట్టణ 27వ మహాసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ నుండి సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీని నిర్వహించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. అనేక వర్గాల ప్రజలకు వివిధ యూనియన్లను ఏర్పాటు చేసి కార్మిక, కర్షక, సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాల నిలబడి పోరాడిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. తనపై నమ్మకంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సుపారిపాలనతో రుణం తీర్చుకుంటానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిస్టుల మద్దతుతో గెలిచి అధికారంలోకి వచ్చారనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని, భవిష్యత్‌లో పరిణామాలు బట్టి కలిసి పోటీ చేసే విషయాన్ని నిర్ణయిస్తామన్నారు. కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి, ఎర్రజెండా గెలుపునకు ఈసభ వేదిక కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా మాట్లాడుతూ.. కమ్యూనిజానికి అంతం లేదని, ఎర్రజెండా నిత్యం ప్రజలలోనే ఉంటూ పోరాడుతుందన్నారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, శ్రీనివాస్, వెంకట్, భాస్కర్, లక్ష్మీపతి, నగేష్, ధర్మరాజు, సురేష్, పద్మ, కరీష రత్నకుమారి, లక్ష్మి, ధనలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


ఇల్లెందు: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లెందు: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపులో భాగంగా మూడు దశల పోరాట కార్యక్రమంలో గురువారం ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయంలో డీటీకి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల పీఆర్‌సీ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఉపాధ్యాయ పోరాట కమిటీ నేతలు భాగ్యారావు ఆరోపించారు. అన్ని రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. జీఓ 25 సవరించాలని, 40 మంది పిల్లలు దాటితే ఇద్దరు టీచర్లు ఉండేలా చూడాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బి.వెంకట్రాం, సర్వేశ్వరరావు, పూర్ణిమ, జయరాజు, శివ, ఈశ్వర్, రాజారత్నం, కిషన్, రాంబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టేకులపల్లి: ఉపాధ్యాయ సంఘాల పోరాట మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట నిరసన తెలిపి, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ వీరభద్రంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు గుగులోత్ హరిలాల్ నాయక్, వరలక్ష్మి, కిషోర్ సింగ్ మాట్లాడుతూ... ఆగస్టు 1న కలెక్టరేట్ ఎదుట, 23న హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామరాజు, సమ్మయ్య, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాన్సింగ్, హరికుమార్, టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సుందర్, రామచందర్, వీరన్న, శంకర్ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న జీఎం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో గురువారం వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవాన్ని ఏరియా జీఎం శాలేంరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం 2024–25 సంవత్సరంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల యాన్యువల్ రిపోర్ట్ (వార్షిక)ను తెలిపారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోటానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. ఆటల్లో రాణించి ఏరియాకు మంచి గుర్తింపు తేవాలన్నారు. అనంతరం క్రీడల్లో రాణించిన క్రీడాకారులను అభినందించారు. రజాక్, గట్టయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, అధికారులు, క్రీడాకారులు ఉన్నారు.

నేడు 'మన ఇంటికి-మన ఎమ్మెల్యే'

ఇల్లెందు: రేషన్‌కార్డులు, కల్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులు పంపిణీ చేస్తు లబ్ధిదారుల చెంతకే 'మన ఇంటికి – మన ఎమ్మెల్యే గారు' పేరుతో ఇంటింటి ఎమ్మెల్యే పర్యటించే కార్యక్రమం శుక్రవారం పట్టణంలో ప్రారంభం కానుంది. స్వయంగా లబ్ధిదారుల చెంతకు వెళ్లి చెక్కులు అందజేసి వారి కష్టసుఖాలు తెలుసుకోనునారని, దీనికో కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్య, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలుచోట్ల రక్తదానం, అన్నదానం, రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెం అర్బన్ కేక్ కట్ చేస్తున్న నాయకులు


ఇల్లెందు: రక్తదానం చేసిన వారికి పండ్ల పంపిణీ..


పాల్వంచ: ప్రభుత్వాస్పత్రిలో..